## క్లుప్తంగా

### రోప్ వే పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని భువనగిరి ఖిలాపై ఏర్పాటు చేయనున్న రోప్ వేకు సంబంధించిన పనులను మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోప్ వే పనులు పూర్తయితే భువనగిరి పట్టణం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, కపిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలో కొత్త ఎల్‌టీ లైన్ చార్జ్ చేయడం, డీటీఆర్ షిఫ్టింగ్ చేయనున్నందున బుధవారం వినాయక చౌరస్తా నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వినాయక చౌరస్తా, బస్టాండ్, ప్రిన్స్‌కార్నర్, మీనానగర్ ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

### నేడు రావి నారాయణరెడ్డి విగ్రహావిష్కరణ

భువనగిరి : మండలంలోని బోల్లెపల్లి గ్రామంలో బుధవారం మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు రావి నా రాయణరెడ్డి సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తె లిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులు గా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎ మ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరు కానున్నట్లు తెలిపారు.

### నేడు ఉచిత వైద్యశిబిరం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ - స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారి పావనీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గైనిక్, జనరల్ మెడిసిన్, కంటి, పిల్లల స్పెషలిస్టులకు సంబంధించిన వైద్యులు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు.

### ప్రమాణ స్వీకారోత్సవం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని శివ మహాదేవ దేవాలయ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య, ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మందోరి నరేష్, చెరుకు సాయిబాబా, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా దొంతరబోని నర్సింహ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బండమీది మల్లేష్, ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు ప్రయోజనం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి అన్నారు. పట్టణ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవార బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎలమోని శ్రీనివాస్,ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, తాడూరి పరమేష్, పడమటి మహిపాల్‌రెడ్డి, జెల్ల రమేష్, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, దేశగోని శ్రీశైలం, ఖయ్యూం పాష, జ్యోతి, నర్సింహ రెడ్డి, ముత్యాల సత్తిరెడ్డి, పిట్టల భిక్షమయ్య, బదుగు శ్రీకాంత్, పాల పరమేష్, పిట్టల భరత్‌చంద్ర, శ్రీశైలం, గోపాల్, విజయ్, నవీన్ పాల్గొన్నారు.

### ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

తుర్కపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతిని అనేక సమస్యలు ఏర్పడతాయన్నారు. ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఇన్‌చార్జ్ బొాశెట్టి విష్ణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేసా శ్రీనివాస్‌చారి, పెద్ది భిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి ముసుకుల సుజాత, శ్రీరాం భట్ల మాదిరి, బీరవెల్లి హరిత, వెంకటలక్ష్మి, గోవిందు, పెద్దాకుల భాస్కర్ పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు నిర్వహించాలి

వలిగొండ : గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను నిర్వహించాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ 2 వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

● ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



సంస్థాన్‌నారాయణపురం : అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం, నాయకులు

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాల్లో చేర్చాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ ఎంపీ బొమ్మగోని ధర్మభిక్షం, దొడ్డి కోమురయ్య విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాయుధ పోరాట వారసులు కమ్యునిస్టులేనన్నారు. సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, నాయకులు బచ్చనగోని గాలయ్య, కె శ్రీనివాస్, దుబ్బక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, దేశిడి నరేందర్‌రెడ్డి, వీరమళ్ళ యాదయ్య, సుర్వి నర్సింహ్మ, పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య, సైదులు, గుండు నర్సింహ్మ, యాదగిరి, లింగస్వామి, రమేష్, సత్తయ్య, రాజు, స్వామి రాములు మారయ్య పాల్గొన్నారు.

ఆలేరు : రజకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణంలో బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ , సోమనర్సయ్య, రాజేందర్‌రెడ్డి, దయ్యాల కుమారస్వామి నందగంగేష్, సృజన్‌కుమార్, ఎలుగల వెంకటేష్, కుమారస్వామి గౌడ్, బైరీ మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

**సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే చరిత్రహీనులవుతారు**

భువనగిరిటౌన్: తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర హీనులవుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం ఆవరణలో గల తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల చిహ్నం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దొరలపై నిజాంపై చేసిన పోరాటాలలో ఆర్ఎస్ఎస్‌కు బీజేపీ ఎలాంటి వారసత్వం లేదన్నారు. భూమి భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, అధ్యక్షులు గంటేపాక శివ, పట్టణ నాయకులు గద్దె నర్సన్న కొలుపుల విజయ్, కొలుపుల వివేకానంద, పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, కొత్త లలిత, కొత్త లక్ష్మయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

**సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు**

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. సాయుధ పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, యాదగిరిగుట్ట పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, గడ్డం వెంకటేష్, బాలరాజు, కొండమడుగు నర్సింహ, ఎస్‌కే షరీఫ్, బబ్బూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.



భువనగిరి : స్వాతంత్ర్య సమరయోధుల చిహ్నానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుండాల : సుద్దాల హన్మంతు స్థూపానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్ : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గుండ్లగూడెం, పటేల్‌గూడెం , కొలనుపాక శ్రీనివాస్‌పురం గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్థూపాలకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ఎం.ఎ ఇక్బాల్, గడ్డ వెంకటేష్, జూకంటి పోల్, ముత్యాలు, లావుడియా రాజు, పిక్క గణేష్, మోరిగాడి రమేష్, శంకరయ్య, బాలరాజు, వెంకటేష్, మల్లేష్, బిక్షపతి, సుధాకర్‌రెడ్డి, శివ, సిద్దులు, కళ్యాణ్, యాదగిరి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెల్లలో సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయిధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. సందర్భంగా రామన్నపేట మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి, తెలంగాణ సాయిధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, సోలిపురం లింగారెడ్డి, జల్ది రాములు, బొబ్బల లాల్‌రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, గుర్రం రాజమణి పాల్గొన్నారు.

**సాయుధ పోరాట యోధులకు నివాళి**

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రేణికుంట గ్రామంలో చింతలపురి రామిరెడ్డి విగ్రహానికి మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, నాయకులు నర్సింహ, బాలరాజు, తిరుమలేష్, భిక్షపతి, కొండల్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సుద్దాల హన్మంతుకు నివాళి**

గుండాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేపట్టింది కమ్యూనిస్టులేనని సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సుద్దాల గ్రామంలో సుద్దాల హన్మంతు స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, సత్యనారాయణ, శ్రీను, కొమురయ్య, స్వామి, యాదయ్య, మల్లయ్య, బక్కయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**రావి నారాయణ రెడ్డికి నివాళి**

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారయణ రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ , సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, రాజప్ప, బుడుమ సంధ్యరాణి, ఆనంద్, మల్లేష్, విఠల్ నాయక్ జయమ్మ, దివ్య, బుజ్జి,మౌనిక, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో గల తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమ్మిడి కోదండ రాంరెడ్డి స్థూపానికి మంగళవారం సీపీఐ నాయకులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇమ్రాన్, మండల కార్యదర్శి కాశపాక దయాకర్, కృష్ణ, వెంకటేష్, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

**సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ**

అడ్డగూడూరు : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు వల్లంబట్ల శ్రీనివాసరావు, మాధను థామస్ , బండి నర్సింహస్వామి, కురేమిటి యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు..



కూరెల్ల శివారులో రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెల్ల గ్రామ శివారులో పల్లెర్ల గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన గల వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. ఈ బావి రోడ్డుకు ఆనుకొని నీటితో నిండి ఉండడం.. ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వారికి దగ్గరికి వచ్చే వరకూ ఇక్కడ బావి ఉన్న సంగతి తెలియడం లేదు. వాహనదారులు ఏమరపాటుకు గురైతే బావిలో పడిపోయే ప్రమాదం ఉంది. ఇక కొత్త వారు వస్తే బావి ఉన్న విషయం తెలియక ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బావి దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రక్షణ గోడ నిర్మించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి : కలెక్టర్

ఆలేరురూరల్: అంగన్‌వాడీల్లో చిన్నారులకు బాలమృతంతోపాటు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం గుండ్లగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు, చిన్నారులకు ఏమేమీ భోజనం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించారు. కేంద్రంలో ఎంత మంది చిన్నారులు, గర్భిణులు ఉన్నారని, గర్భిణులకు ఏ టైంకు భోజనం అందిస్తున్నారని ఆరా తీశారు. పలు రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ సత్యాంజేయప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంత రావు

## తండ్రిపై మమకారంతో విగ్రహం ఏర్పాటు



తండ్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుమారులు

సంస్థాన్ నారాయణపురం: తమ తండ్రి ఇక లేడనే విషయాన్ని తట్టుకోలేక పోయారు ఆ కుమారులు.. ఆయన మరణాంతరం విగ్రహాన్ని ఏర్పాటు చేసి తండ్రిపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. మండలంలోని వాచ్యాతండాకు చెందిన వాంకుడొతు రత్తునాయక్ గతేడా ది మృతి చెందాడు. కాగా ఆయన కుమారులు బన్సిలాల్‌నాయక్, రాజునాయక్‌లు తండ్రి జ్ఞాపకంగా తమ వ్యవసాయ క్షేత్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మంగళ వారం ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కుమారులు మాట్లాడుతూ ప్రతిరోజు విగ్రహంలో తన తండ్రి చూసుకుంటామన్నారు. గిరిజన సంఘం నాయకుడిగా సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, మర్రిగూడ, గటుప్పల్, రంగారెడ్డి జిల్లా మంచాల మండలాల ప్రజలకు ఆయన సుపరిచితుడు.

## మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

రామన్నపేట : మాదక ద్రవ్యాల వినియోగంతో అనేక అనర్థాలు కలుగుతాయని న్యూ హోప్ సొసైటీ స్టేట్ కో ఆర్డినేటర్ ఎస్.సుధాకర్, ఆచార్య శ్రీపాద ఎన్‌హెచ్‌ఏ డైరెక్టర్ కోమలి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యూహోప్ అసోసియేషన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాలు, నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు ధనుంజయ, బాబు జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, చినబాబు అధ్యాపకులు లక్ష్మీనీలిమ, సీహెచ్ వెంకటేశ్వర్లు, డి.కిషన్, జి.సునీత, ఎం,రవీందర్‌రావు, అనిత, ఆంజనేయులు, నరేష్, రవి పాల్గొన్నారు.

## బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలి

భువనగిరిటౌన్ : గౌరెల్లి - భద్రాద్రి కొత్తగూడెం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి, వలిగొండ మండలాలకు చెందిన రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాల్లో 455 ఎకరాలు భూసేకరణ చేశారన్నారు. బహిరంగ మార్కెట్లో ఎకరం ఒక్కటికి ఒక కోటి నుంచి మూడు కోట్ల రూపాయల వరకు ధర పలుకుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఎకరాకు రూ. 24 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు రైతులు క్లోం రాఘవ రెడ్డి సామ మధుసూదన్ రెడ్డి పాక మల్లేశ్ యాదవ్, గూడూరు బుచ్చి రెడ్డి, భూపాల్ రెడ్డి, బాణాల ఎల్లారెడ్డి, వారాల శేఖర్ రెడ్డి, వారాల సుదర్శన్ రెడ్డి, మలిగ రవీందర్, కంటే లింగ స్వామి, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ప్రభుత్వ విప్

రాజాపేట : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ, గౌడ సంఘ భవనం ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజు గౌడ్, విఠల్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, నరేష్, సత్యనారాయణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు వినతులు**

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు బీజేపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా బేగంపేట శ్మశాన వాటికకు సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.



దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఫ్లెక్సీ ఇండస్ట్రీపై పెంచిన జీఎస్టీ తగ్గించాలి

భువనగిరిటౌన్ : ఫ్లెక్సీ ఇండస్ట్రీపై జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధ, గురువారం ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు బంద్ చేయనున్నట్లు ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కస్తూరి పాండు అన్నారు. మంగళవారం భువనగిరిలో ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కృష్ణ ఆనంద్ మోహన్ (టప్పు), జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల శ్రీకాంత్, శ్రీకాంత్, కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, గోపి కరుణాకర్, తాడూరి భాస్కర్, కటకం చంద్రశేఖర్, మధు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 17, 18తేదీల్లో ఫ్లెక్సీ షాపులను బంద్ చేయనున్నట్లు ఫ్లెక్సీ షాపు ఓనర్స్ వలందాస్ మహేశ్, బోయిని పరమేశ్ తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

చౌటుప్పల్ : ఫ్లెక్సీ ఇండస్ట్రీపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచడాన్ని నిరసిస్తూ ఈ నెల 17, 18తేదీల్లో ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు సముద్రాల సత్యనారాయణ, బత్తిని రఘు, గోశిక రాజేందర్, బత్తుల మహేష్, సుర్వి శంకర్, సూరేపల్లి సుధాకర్ పాల్గొన్నారు .

## ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐ, సింగిల్ విండో మాజీ చైర్మన్, ఫొటో గ్రాఫర్లు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 19 నుంచి 21వరకు నిర్వహిస్తున్న ఫొటో ఎక్స్‌పోను జయప్రదం చేయాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో ఎక్స్‌పో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దోర్నాల గణేశ్, జిల్లా సలహదారుడు రచ్చ వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యుడు చింతల రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, మండల ఉపాధ్యక్షులు సీత శ్రవన్, కేమ విష్ణుమూర్తి, ప్రధానకార్యదర్శి మక్తాల కృష్ణ, మాచర్ల కృష్ణానందం, రవ్వ నవీన్, సిద్దేశ్వర్, పెరుమాండ్ల అశోక్, ఏరవాల స్వామి, చెరిపల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని నార్సంగిలో ఈ నెల 19, 20,21తేదీల్లో నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం సీఐ మన్మథకుమార్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞమాచారి, కాటంరాజు, తొర్పునూరి సాయిలు, సుక్క స్వామి, రోషణగారి రాఘవేంద్ర, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, ఊడుగు రమేష్, పగడాల శంకర్, శివకుమార్, మధు, చలమందారెడ్డి, జంగారెడ్డి, సుజిక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : చౌటుప్పల్‌లో ఈ నెల 19 న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశం అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాదారపు మల్లేశం, సింగారం. వెంకటేష్, మల్ల భిక్షపతి, పాలేర్ల లక్ష్మయ్య, పద్మయ్య, దేశిని నాగేష్,నర్సింహ, కొలగాని వెంకటేష్, రాజయ్య, విజయకుమార్, జంగయ్య, సంజీవ, దొడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం వెల్లంకి ఉన్నత పాఠశాలలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ హార్వెస్టింగ్ పిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్‌పిట్, కిచెన్‌గార్డెన్‌ను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు సత్తిరెడ్డి, సంస్థ కోఆర్డినేటర్ బత్తుల గణేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**వాహనాల తనిఖీ**

రామన్నపేట : మండల కేంద్రంలోని రాజీవ్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. డాక్యుమెంట్లను పరిశీలించారు. నంబరుపేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు బైక్‌లు ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.నాగరాజు, ఎఎస్ఐ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వినతి**

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో చేపట్టిన సెల్‌టవర్ నిర్మాణ పనులు వెంటనే ఆపాలని కోరుతూ పలువురు నాయకులు మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జనగాం నర్సింహాచారి, రచ్చ శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

**ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా నర్సింగరావు**

ఆలేరురూరల్ : ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బందుల నర్సింగరావును ఎమ్మార్పీఎస్ మండల నూతన కన్వీనర్‌గా నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బీర్ల మహేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుకురాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

బీబీనగర్ : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఇంటి పన్నులు చెల్లించిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి జాకీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రారెడ్డి, సతీష్, వెంకటయ్య, ఉప్పలయ్య, ఐలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**'సేవా పక్షం' కార్యక్రమాలు నిర్వహించాలి**

చౌటుప్పల్ : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా పక్షం పేరుతో చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ తెలిపారు. పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవా పక్షం లో భాగంగా రక్తదాన శిబిరాలు, దివ్యాంగులకు సన్మానాలు, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, బత్తుల జనార్దన్, కడారి అయిలయ్య, చీకూరి ప్రభాకర్, తోకల సాయి, బుడ్డ సురేష్, వరగంటి భానుప్రసాద్, వెంకటేశం, పాండు, రమాకాంత్, వేణు, శివప్రసాద్, వెంకటరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆంజిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పౌష్టికాహారం అందించాలి**

మోత్కూరు : పౌష్టికాహారం అందించాలని సీడీపీఓ కోళ్ల ఉష అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ బీ పఢాయి బీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాల ఆవశ్యకత, ఉపయోగాలను, బిడ్డకు అనుబంధ ఆహారం ఏ వయస్సులో అందించాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.జ్యోతి, యాదమ్మ, షమీమ్‌బేగం, మధురమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ ఆశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న విప్లవ్‌కుమార్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన పబ్బు శివ ఇటీవల మృతి చెందాడు. పట్టణానికి చెందిన బత్తుల విప్లవ్‌కుమార్ మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, సందగళ్ల విజయసతీష్, తొర్పునూరి రవి, చెరుకు రాజు, నర్సింహ, నరేష్ పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లు పెంచాలి

ఆత్మకూరు(ఎం): చేయూత పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోడి ధనుంజయ్య, సిరిపురం శ్రీను, యాస వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.